మద్దూరు : గాగిళ్లాపూర్ వేంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

ధూళిమిట్ట: బైరాన్‌పల్లిలో సామూహిక సత్యనారాయణ వ్రతంలో పాల్గొన్న భక్తులు

కొమురవెల్లి మల్లన్న ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

వైష్ణవాలయాల్లో భక్తుల సందడి

సిద్దిపేట జిల్లాలో తొలి ఏకాదశి వేడుకలు వైభవంగా జరిగాయి. ఉదయాన్నే ప్రజలు ఆయా దేవాలయాలకు వెళ్లి పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. రోజంతా ఉపవాసంతో భగవంతుడి సన్నిధిలోనే గడిపారు. వైష్ణవాలయాల్లో భజనలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. దీంతో ఆలయాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి.

-సిద్దిపేట జిల్లా నెట్ వర్క్, జూలై 17

సిద్దిపేటలో శ్రీ వెంకటేశ్వర ఆలయంలో భక్తులకు హారతి ఇస్తున్న అర్చకులు

హుస్నాబాద్‌టౌన్: స్థానిక కాశీ మరకత శివాలయంలో పూజలు చేస్తున్న భక్తులు

సిద్దిపేటలో విరలేశ్వర స్వామి వారిని అభిషేకం చేస్తున్న భక్తులు

దుబ్బాక బాలాజీ దేవాలయంలో స్వామివారిని దర్శించు కుంటున్న భక్తులు

పండుగ సాయన్నకు నివాళి

సిద్దిపేట, జులై 17: తెలంగాణ ముదిరాజ్ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో తెలంగాణ రాబిన్ హుడ్ పండుగ సాయన్న జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ హక్కుల సమితి నాయకులు పడిగే ప్రశాంత్ మాట్లాడుతూ లైంగికదాడి, దోపిడీ, లంచగొండితనం నియంత పాలనపై పోరాడిన వీరుడు సాయన్న అన్నారు. నాయకులు రాజన్న, పాతర్ల వెంకటేశం, సుధాకర్, రాజు, కనక రాజు నరేశ్, తదితరులు పాల్గొన్నారు.

పెద్దమ్మ ఆలయంలో చోరీ

మద్దూరు(ధూళిమిట్ట), జూలై 17: మద్దూరు మండలంలోని రేబర్తిలోని పెద్దమ్మ ఆలయంలో రాత్రి దొంగలు చోరీకి పాల్పడ్డారు. ఈ ఘటనలో పెద్దమ్మ విగ్రహానికి ఉన్న మూడు గ్రాముల బంగారు పుస్తెలతో పాటు ముక్కు పుడక, తులం వెండి మట్టెలను దొంగలు ఎత్తుకెళ్లినట్లు ముదిరాజ్ సంఘం పెద్దలు తెలిపారు. బుధవారం ఘటనా స్థలాన్ని చేర్యాల సీఐ శ్రీను ఆధ్వర్యంలో పోలీసులు సందర్శించి చోరీకి సంబంధించిన వివరాలను సేకరించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఆలయాల వద్ద తప్పకుండా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. గ్రామంలోకి కొత్త వ్యక్తులు, అనుమానాస్పద వ్యక్తులు వస్తే డయల్ 100కు కాల్ చేసి సమాచారాన్ని అందించాలన్నారు. ఆయన వెంట ఏఎస్సై జిల్లా జగదీశ్వర్, కానిస్టేబుల్ క్రాంతి ఉన్నారు.

హైకోర్టు ప్రభుత్వ న్యాయవాదికి సన్మానం

చేర్యాల, జూలై 17 : తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయవాదిగా నియామమైన అనంతుల రవీందర్‌ను పట్టణంలోని దుర్గామాత ఆలయంలో బుధవారం నాయకులు సన్మానించారు. చేర్యాల ప్రాంతం నుంచి మొదటిసారిగా అడ్వకేట్‌కు ప్రభుత్వ న్యాయవాదిగా అవకాశం రావడంపై హర్షం వ్యక్తం చేశారు. ఏఎంసీ వైస్ చైర్మన్ పుర్మ వెంకట్‌రెడ్డి, నాయకులు పాల లక్ష్మీనారాయణ, యాట యాదగిరి, అంకుగారి శ్రీధర్‌రెడ్డి, ఆడెపు చంద్రయ్య, పచ్చిమడ్ల వెంకటయ్య, అవుచర్ల యాదయ్య, ముస్త్యాల బాల్ నర్సయ్య పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత



సరోజన కుటుంబానికి ఆర్థిక సాయం అందజేస్తున్న మల్లేశ్ యాదవ్

నంగునూరు, జూలై 17: నిరుపేద కుటుంబానికి రాగుల మల్లేశ్ కురుమ రూ. పదివేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మండలంలోని ఘనపూర్ గ్రామానికి చెందిన పడకండి సరోజన మృతి చెందగా, విషయం తెలుసుకున్న మల్లేశ్ కురుమ తన వంతు సాయంగా, 50 కిలో బియ్యంతో పాటు రూ. పదివేలు అందజేశారు. ఆయన వెంట కరెడ్ల లక్ష్మిరెడ్డి, ఆలూరు విజయ రెడ్డి, రవీందర్ రెడ్డి, మల్లేశ్ యాదవ్, కరుణాకర్ రెడ్డి, రఘుపతి, అనిల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు వేలూర్‌లో ఇసుకవేలం

వర్గల్, జూలై 17 : మండలంలోని సీతారాంపల్లి గ్రామానికి చెందిన కొందరు ఇసుక అక్రమార్కులు ప్రభుత్వ భూమిలో డంప్ చేసిన దాదాపు రెండులారీల ఇసుకను గురువారం మధ్యాహ్నం 12 గంటలకు ప్రజాసమక్షంలో వేలంపాటను నిర్వహించనున్నట్లు వర్గల్ తహసీల్దార్ బాల్‌రాజ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వేలం పాట ద్వారా వచ్చిన డబ్బులను ప్రభుత్వ ఖజానాలో జమచేయనున్నారు.

గురువన్నపేటలో పీర్లను ఊరేగిస్తున్న గ్రామస్తులు

మిరుదొడ్డిలో పీర్ల ఊరేగింపులో ప్రజలు

హుస్నాబాద్‌లో పీర్లకు మొక్కుతున్న భక్తులు

భక్తి శ్రద్ధలతో మొహర్రం

తెలంగాణ సంస్కృతికి సంప్రదాయాలకు అద్దం పట్టే మొహర్రంను బుధవారం సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. వీరుల త్యాగాలకు ప్రతీకలుగా నిర్వహించే పీర్లను దప్పచప్పల మధ్య ముస్లింలు ఇంటింటికీ తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా ప్రజలు పీరీలకు కుడుకలు వేసి మొక్కులు సమర్పించుకున్నారు. ఆయా గ్రామాల్లో పీర్ల ఊరేగింపులో ప్రజలు, నేతలు పాల్గొన్నారు.

-సిద్దిపేట జిల్లా నెట్ వర్క్, జూలై 17

వర్గల్ : నెంటూర్ పీర్ల ఊరేగింపులో పాల్గొన్న నాయకులు

నాలుగు కిలోల గంజాయి పట్టివేత

సమావేశంలో వివరాలను వెల్లడిస్తున్న ఏసీపీ మధు

సిద్దిపేట టౌన్,జూలై 17 : గంజాయి విక్రేత కొనుగోలుదారులను పోలీసులు పట్టుకొని వారివద్ద నుంచి నాలుగు కిలోల గంజాయి, నగదు, కారును స్వాధీనం చేసుకున్నామని సిద్దిపేట ఏసీపీ మధు తెలిపారు. ఈ మేరకు సిద్దిపేట టూటౌన్ పోలీస్‌స్టేషన్ ఆవరణలో బుధవారం సమావేశం నిర్వహించి వివరాలను వెల్లడించారు. కోహెడ మండలం బస్వాపూర్ గ్రామానికి చెందిన బానోత్ గణేశ్, పెద్దపల్లి జిల్లా కుక్కల గూడూరుకు చెందిన నలిమెల వినోద్ వద్ద తక్కువ ధరకు గంజాయి కొనుగులు చేసి అధిక ధరకు అమ్ముతున్నట్లు తెలిసిందన్నారు. పోలీసులు అక్కడికి వెళ్లి కారులో వచ్చి గంజాయి అమ్ముతున్న గణేశ్‌ను అదుపులోకి తీసుకొని విచారించగా, తన వద్ద 8 మంది గంజాయిని కొనుగులు చేసినట్లు వెల్లడించాడు. గంజాయి కొనుగోలు చేసిన అంతగిరి అరుణ్ వద్ద గల 910 గ్రాములు, బాదరబోయిన కర్ణాకర్ వద్ద 420 గ్రాములు, పొన్నాల కుమార్ నుంచి 500 గ్రాములు,నారాయణరావు పేట చందు 305 గ్రాములు,అంబాటి లక్ష్మీనర్సింహా నుంచి 111గ్రాములు,కానిగంటి గణేశ్ వద్ద 111 గ్రాములు, తాటి కొండ శ్రీమాన్ వద్ద 110 గ్రాములు, సిద్దబోయిన అభిల్ నుంచి 370 గ్రాములు గంజాయి స్వాధీనం చేసుకున్నామన్నారు. మొత్తం నాలుగు కిలోల గంజాయి,కారు, రూ. 23 వేల నగదు, తొమ్మిది సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకొని నిందితులపై కేసు నమోదు చేశామన్నారు. సమావేశంలో టూటౌన్ సీఐ ఉపేందర్, టాస్క్ ఫోర్స్, పోలీసులు పాల్గొన్నారు.

ఏకకాలంలో రుణమాఫీ చేయాలి

గజ్వేల్, జూలై 17: ప్రభుత్వం రైతులకు ఏకకాలంలో రూ. 2లక్షల రుణమాఫీ చేయాలని ఎన్నికల సమయంలో ఇచ్చిన విధంగా హామీలను నెరవేర్చాలని కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బుధవారం గజ్వేల్‌లో ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడారు. రేషన్‌కార్డు ఉన్నవారికి మాత్రమే రుణమాఫీ చేస్తామని ఆదేశించడం దుర్మార్గమైన చర్య అన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన వాగ్దానం మేరకు ఎటువంటి షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని, రీషెడ్యూల్ చేయించుకున్న రైతులకు కూడా రుణమాఫీ చేయాలన్నారు. ఆయన వెంట బంగారు మహేశ్, జనార్దన్, వెంకటేశ్, కుమార్‌గౌడ్, తదితరులు ఉన్నారు.

రిటైర్డ్ ప్రొఫెసర్ సుభాష్ మృతికి ఎమ్మెల్యే సంతాపం

నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి

దుబ్బాక,జూలై17 : దుబ్బాకకు చెందిన కాకతీయ యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ కారంపూరి సుభాష్ (76) అనారోగ్యంతో మంగళవారం రాత్రి హైదరాబాద్‌లో మృతి చెందారు. బుధవారం ఉదయం సుభాష్ పార్థివ దేహాన్ని కుటుంబ సభ్యులు తమ స్వగ్రామమైన దుబ్బాకకు తీసుకొచ్చారు. దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి సుభాష్ పార్థివ దేహానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. సుభాష్ మృతి పట్ల ఎమ్మెల్యే విచారం వ్యక్తం చేశారు. దుబ్బాక తాజామాజీ జడ్పీటీసీ రవీందర్‌రెడ్డి, కౌన్సిలర్ ఆస యాదగిరి, బీఆర్ఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు గుండెల్లి ఎల్లారెడ్డి, నాయకులు కొత్త కిషన్‌రెడ్డి, చేనేత సహకార సంఘం నాయకులు బోడ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బాలుడి మృతితో మిరుదొడ్డిలో విషాదఛాయలు

నిహాన్ మృత దేహం వద్ద రోదిస్తున్న కుటుంబీకులు

మిరుదొడ్డి, జూలై 17 : కుక్కల దాడిలో గాయపడిన బాలుడి మృతితో బుధవారం మిరుదొడ్డిలో విషాదఛాయలు అలుముకున్నాయి. బంధువులు, గ్రామస్తు లు తెలిపిన వివరాల ప్రకారం.. మిరుదొడ్డి టౌన్‌కు చెందిన పుల్లూరి వెంకట్‌లక్ష్మి, భరత్‌చారికి దంపతులకు ముగ్గురు పిల్లలు సాహితి, శృతి, నిహన్ (18 నెలలు). మూడు నెలల కిత్రం హైదరాబాద్‌కు వలస వెళ్లాడు. హైదరాబాద్‌లోని జవహర్‌నగర్‌లో భరత్ తన కుటుంబంతో కలిసి జీవనం కొనసాగిస్తున్నాడు. ఈ నెల 16న మంగళవారం నిహన్ ఇంటిలో నుంచి బన్ (డబల్ రొట్టె)ను పట్టుకొని గేటు అవతలకు రోడ్డు వైపునకు వెళ్లాడు. బాలుడు చేతిలో ఉన్న బన్నును చూసిన వీధి కుక్కలు బన్‌తో పాటు చిన్నారి బాలుడిని కరువడంతో తీవ్ర గాయాలయ్యాయి. కుటుంబ సభ్యులు నిహాన్‌ను ప్రైవేట్ దవాఖానకు తీసుకెళ్లడంతో అక్కడి వైద్యులు గాంధీ దవాఖానకు తీసుకెళ్లాలని సూచించారు. గాంధీ దవాఖానల్లో బాలుడు చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి మృతి చెందాడు. బాలుడి మృత దేహాన్ని బుధవారం మిరుదొడ్డి తీసుకొచ్చారు. బాలుడి మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

అధ్వానంగా ఆరెపల్లి రోడ్డు

గుంతలు పడిన రోడ్డును చూపుతున్న ఆరెపల్లి కాలనీ వాసులు

హుస్నాబాద్, జూలై 17: హుస్నాబాద్ పట్టణంలోని ఆరెపల్లి కాలనీకి వెళ్లే రోడ్డు అధ్వానంగా తయారయ్యిందని స్థాని కులు వాపోతున్నారు. కొన్నేండ్లు క్రితం వేసిన సీసీ రోడ్డు సిమెంటు మొత్తం ఊడిపోయి కంకర తేలి గుంతలు పడి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. డిపో బైపాస్ రోడ్డులోని ఆరెపల్లి క్రాసింగ్ నుంచి ఆరెపల్లి చౌరస్తా వరకు కంకర తేలి కనీసం నడిచేందుకు కూడా ఇబ్బందుతు ఏర్పడుతున్నాయని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ రోడ్డు నుంచి పొట్లపల్లి స్వయంభూ రాజేశ్వరస్వామి దేవాలయానికి, గ్యాస్ గోదాంకు, దేవేంద్రనగర్ గ్రామానికి నిత్యం వాహనాలు వెళ్తుంటాయి. గుంతలు పడిన రోడ్డుతో వాహనదారులు, భక్తులు అవస్థలు పడుతున్నారని వెల్లడించారు.

కిష్టయ్య ఆరోపణలు బూటకం

దస్త్రావేదులు చూపుతున్న రైతు ఆగంరెడ్డి

కొండపాక, జూలై 17 : భూ వివాదంలో ఆత్మహత్యకు యత్నించి చికిత్స పొందుతున్న రైతు కిష్టయ్య, ఆయన కుటుంబం చేస్తున్న ఆరోపణల్లో వాస్తవం లేదని భూవివాద ప్రత్యర్థి రైతు కాశిరెడ్డి ఆగంరెడ్డి, ఆయన కుటుంబ సభ్యులు తెలిపారు. కొండపాక మండలం దుద్దెడలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రత్యర్థి రైతు ఆగంరెడ్డి, ఆయన కూతురు స్వప్న మాట్లాడారు. న్యాయంగా మాకు చెందాల్సిన భూమికి సంబందించిన సరిహద్దులను చూపించాలని అధికారులను ఆశ్రయించామని, ఈ విషయంలో కాంగ్రెస్ పార్టీకి, ఆ పార్టీనేతలకు ఎలాంటి సంబంధం లేదని, తామెవ్వరినీ డబ్బులు డిమాండ్ చేయలేదని తెలిపారు. ఉద్దేశపూర్వకంగా మాపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ మండలాధ్యక్షుడు వాసరి లింగారావు, దమ్మక్కపల్లి గ్రామస్తులు ఉన్నారు.

వ్యాధులు సోకిన కోళ్ల అమ్మకాలు

ఆందోళన చెందుతున్న ధూళిమిట్ట గ్రామస్తులు

వ్యాధులతో రంగుమారిన కోడి మాంసం

మద్దూరు(ధూళిమిట్ట), జూలై 17 : ధూళిమిట్ట మండల కేంద్రంలోని చికెన్ సెంటర్లలో వ్యాధులు సోకిన కోళ్లతో పాటు చికెన్‌ను విక్రయిస్తుండడంపై గ్రామస్తులు మండిపడుతున్నారు. గ్రామానికి చెందిన నాచగోని సత్యం గౌడ్ గ్రామంలోని ఓ చికెన్ సెంటర్‌లో బుధవారం కోడిని కొన్నాడు. కోడి పూర్తిగా వ్యాధికి గురై అనారోగ్యంతో ఉండడాన్ని గమనించిన ఆయన, చికెన్ సెంటర్ నిర్వాహకుడిని నిలదీశాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని చికెన్ సెంటర్ల నిర్వాహకులు తక్కువ ధరకు వ్యాధులు సోకిన కోళ్లను కొని గ్రామస్తులకు అధిక ధరలకు విక్రయిస్తున్నారని ఆరోపించారు. ఈ కోళ్లను తింటే తమ ఆరోగ్యాలు పాడయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి చికెన్ సెంటర్లను తనిఖీ చేసి చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

మిషన్ భగీరథ పైపులైన్‌కు మరమ్మతులు

జేసీబీ సహాయంతో పైపులైన్‌కు మరమ్మతులు చేస్తున్న సిబ్బంది

మద్దూరు(ధూళిమిట్ట), జూలై17: మద్దూరు మండలంలోని గాగిళ్లాపూర్ గ్రామ శివారు నారదాసు గుడిసెలకు వెళ్లే మిషన్ భగీరథ పైపులైన్ లీకేజీతో నీరంతా వృథా అవుతుందని ఈ నెల 16న 'నమస్తే తెలంగాణ' దిన పత్రికలో 'మిషన్ భగీరథ పైపులైన్ లీకేజీ' అనే శీర్షికన కథనం ప్రచురితమైంది. స్పందించిన మిషన్ భగీరథ వాటర్‌గ్రిడ్ ఏఈ వేణుగోపాల్ ఆదేశాలతో బుధవారం మిషన్ భగీరథ సిబ్బంది గ్రామాన్ని సందర్శించి పైపులైన్‌కు మరమ్మతు లు చేశారు. పైపులైన్‌కు మరమ్మతులు చేపట్టడంతో గ్రామస్తులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. సమస్య పరిష్కారానికి కృషి చేసిన 'నమస్తే తెలంగాణ'కు గ్రామస్తులు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

కేడీసీసీ బ్యాంకు నిర్మాణ పనులకు శంకుస్థాపన

శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే సత్యనారయణ

బెజ్జంకి, జూలై 17 : మండల కేంద్రంలో కేడీసీసీ బ్యాంకు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారయణ ప్రాథమిక సహకార సంఘ చైర్మన్ తన్నీరు శరత్‌రావుతో కలిసి బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు సేవ అందించేందుకు బ్యాంక్‌కు సొంత భవనం నిర్మించడం అభినందనీయమన్నారు. పనులను సకాలంలో పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని కోరారు. సీఈవో సత్యనారాయణరావు, ఏజీఎంలు మహేశ్, హనుమంతరావు, మేనేజర్ ప్రవీణ్, సూపర్‌వైజర్ దుర్గం, శ్రీనివాస్, వైస్‌వైర్మన్ బండి రమేశ్, డైరెక్టర్లు నరేశ్‌బాబు, రవీందర్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, భూమయ్య, బాలనర్సు, నాయకులు పాల్గొన్నారు.

బురద రోడ్డుపై వరి నాట్లు వేసి నిరసన

వరి నాట్లతో నిరసన వ్యక్తం చేస్తున్న ప్రజలు

దుబ్బాక, జూలై 17 : చిన్నపాటి వానకే ఆ రోడ్డు బురద గుంతలతో ప్రమాదకరంగా మారుతున్నదని, మట్టి రోడ్డు మరమ్మతులు చేపట్టాలని అధికారులకు విన్నవించినా స్పందించడం లేదంటూ సంబంధిత వార్డు ప్రజలు వినూత్న నిరసన చేపట్టారు. పొలం మాదిరిగా మారిన ఆ గుంతల రోడ్డుపై బుధవారం వరినాట్లు వేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సంఘటన దుబ్బాక మున్సిపల్ పరిధిలోని మల్లాయిపల్లి వార్డులో చోటుచేసుకుంది. దుబ్బాక-మల్లాయిపల్లి రోడ్డు చాలా రోజులుగా గుంతలు ఏర్పడి ప్రమాదకరంగా మారింది. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించాలంటూ సోషల్ మీడియాలో పోస్టు చేశారు.

'మల్లన్న' ఆలయంలో శునకం..

ఆలయంలో తిరుగుతున్న శునకం

చేర్యాల, జూలై 17 : మల్లన్న ఆలయంలో కొన్ని రోజులుగా నల్లరంగు కలిగిన శునకం నిత్యం స్వామి వారి ఆలయం తెరిచినప్పటి నుంచి మూసే వరకు కింది నుంచి గంగరేగు చెట్టు మార్గం నుంచి మహామండపం వరకు వచ్చి స్వామి వారి ద్వారం ఎదుట ఉన్న ప్రదేశంలో తిరుగుతున్నది. భక్తులు రద్దీగా ఉన్న సమయంలో కుక్క రావడంతో సిబ్బంది వెళ్ల గొట్టినప్పటికీ అక్కడి నుంచి ఆలయం కిందకు వెళ్లిపోయి తిరిగి 5 నుంచి 15 నిమిషాల్లో అదే ప్రదేశానికి చేరుకుంటున్న వైనం అందరినీ ఆలోచింపుజేస్తున్నది.

తంగల్లపల్లిలో బోనాలు

పెద్దబోనంతో వెళ్తున్న కుర్మ కులస్తులు

కోహెడ, జూలై 17 : మండల పరిధి తంగల్లపల్లి గ్రామం బీరప్ప కుర్మ సంఘం ఆధ్వర్యంలో ఏకా పండుగను పురస్కరించుకొని మహంకాళి ఆలయంలో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించి బోనాలు సమర్పించారు. వర్షాలు సంపృద్ధిగా కురువాలని, పంట లు బాగా పండాలని మొక్కులు సమర్పించుకున్నారు. మండల సంఘం అధ్యక్షుడు కోనే శేఖర్, గ్రామసంఘం నాయకులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

The Public in General are hereby informed that my client is intending to purchase the Agriculture Land total admeasuring 04 acres 05 acres 08½ gts, in Sy.No. 427, 428, 429, 438 & 441, situated at Pedched(V), Gajwel (M), Siddipet District from the following persons;

1. Sri. Gujja Chandramouli --- 00 Ac 32 gts, in Sy.No.428/P & 438/P
2. Sri. Pochammala Krishna --- 00 Ac 03 gts, in Sy.No.429/P
3. Sri. Neela Venkataiah --- 01 Ac 09 gts, in Sy.No.429/4,438/P & 441/P
4. Sri. Neela Kanakaiah --- 00 Ac 30 gts in Sy.No.429/P & 441/P
5. Sri. Neela Lingaiah
6. Sri. Rajaiah

} 02Ac 14 ½ gts,in Sy.No.438/P & 441/P

and also paid substantial amount as advance and earnest money.
My client is now contemplating to complete the sale transaction.
If anybody having objection, right, interest of whatsoever over the said property, may contact the undersigned within one week from the date of this publication, failing which my client shall proceed with completion of sale transaction.

Sd/- M/s. M.Goverdhan Reddy,
R.Sai Raj Reddy, S.Chandrakanth, Advocates
Plot No.6, Sri Malani Colony, Tarbund, Secunderabad-9
Ph.No. 9866118803